


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 23-11-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 56 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## సమగ్రమైన బిల్లుతో మళ్లీ వస్తాం

- అమరావతి ప్రాంతమంటే తనకు వ్యతిరేకత లేదు
- ప్రజా ప్రయోజనాలను కాపాడేందుకే ఈ నిర్ణయం
- తర్వలో ఇంతకంటే మెరుగైన సమగ్ర వికేంద్రీకరణ బిల్లు
- రాజధానిగా విశాఖకు అన్ని అర్హతలు : సీఎం జగన్





బిగ్గెస్ట్ సిటీ విశాఖపట్నంలో కొంచెం వసతులు సమకూరుస్తే చాలు పెద్ద నగరాలతో, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుతో పోటీ పడుతుంది - సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: అమరావతి ప్రాంతమంటే తనకు వ్యతిరేకత లేదని, అయితే, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ఇంతకు ముందు ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి సోమవారం శాసనసభలో ప్రకటన చేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పూర్తి సమగ్రమైన బిల్లుతో మళ్లీ సభ ముందుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతి సీఆర్‌డీఏ (CRDA) చట్టాన్ని పునరుద్ధరిస్తూ సోమవారం ఏపీ శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ప్రవేశ పెట్టింది. ఏపీ పాలనా వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమీకృత అభివృద్ధి చట్టం రద్దు బిల్లును మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సభలో ప్రవేశపెట్టారు. మెట్రోపాలిటన్ రీజియన్ అథారిటీని తక్షణం రద్దు చేస్తున్నట్టు శాసనసభలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. "ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిగా కర్నూలు ఉండేది. గుంటూరులో హైకోర్టు ఉండేది. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు న్యాయం చేయాల్సి ఉంది. 1956లో కర్నూలు నుంచి రాజధానిని, గుంటూరు నుంచి హైకోర్టును హైదరాబాద్‌కు తీసుకుపోయారు. ప్రస్తుతం అమరావతి ప్రాంతమంటే నాకు వ్యతిరేకత లేదు. నా ఇల్లు ఇక్కడే ఉంది. ఈ ప్రాంతమంటే నాకు ప్రేమ. ఇక్కడ తరువాయి 2లో..

---

కరోనా సమయంలో వినూత్న పద్ధతిలో రైల్వేలు అందించిన సేవలు

## అభినందనీయం



వార్త 8లో...

## బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు దక్కించుకున్న ఏపి

- ప్రచార ఆర్భాటాలకు దూరంగా వరద బాధితులకు తక్షణసాయం
- సింపతీ కోసం కొనసాగుతున్న ప్రాకులాట
- సూపర్ క్రూయిజ్ సామర్థ్యంతో 5వ జెనరేషన్ యుద్ధవిమానం తయారీకి రంగం సిద్ధం
- కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్ కు అనూహ్య స్పందన
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయి గుర్తింపు పొందిందని ఈ మేరకు ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏపికి బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు ప్రధానం చేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సోమవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. మత్సరంగంలో ఏపి సాధించిన ప్రగతి తరువాయి 2లో..

## వికేంద్రీకరణ వల్లే అభివృద్ధి సాధ్యం

*3 రాజధానుల ఉపసంహరణ బిల్లుపై మంత్రి బుగ్గన కీలక వ్యాఖ్యలు*



అమరావతి: అసెంబ్లీ ముందుకు 3 రాజధానుల ఉపసంహరణ బిల్లును ప్రభుత్వం తీసుకొచ్చింది. ఉపసంహరణ బిల్లులపై చర్చకు స్పీకర్ అనుమతించారు. పరిపాలన వికేంద్రీకరణ-సమ్మిళిత అభివృద్ధి ఉపసంహరణ బిల్లును అసెంబ్లీలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ తరువాయి 2లో..

## సభాపతి సభను నిర్వహించే తీరు బాగోలేదు

- సీఎం జగన్ ను చూస్తే సభాపతి కి పూనకం వస్తుంది.
- ప్రతి పక్షాన్ని ఇబ్బంది పెట్టడం.. దూషణ పర్వం.
- టీడీపీ ఎమ్మెల్యేలు మాట్లాడదామని అడిగితే మైక్ ఇవ్వరు.
- గత ప్రభుత్వ విషయాలను ఎప్పుడు విమర్శిస్తారు.
- కోవిడ్ పేరుతో రెండు రోజులే సభ నడిపారు.
- వైకాపా సభలకు కోవిడ్ అడ్డురాదా?
- అనేక సమస్యలు చర్చించవలసిన అవసరం ఉంది.
- విశాఖలో విజయసాయి రెడ్డి కి ఎన్ని భూములు ఉన్నాయి నాతో చర్చకు సిద్ధమా?
- టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శాసన సభ నిర్వహించే సమయంలో సభాపతి స్పీకర్ తీరు అధికార పార్టీకి ఏకపక్షంగా ఉందని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. విశాఖ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సోమవారం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ

కుప్పం ఎన్నికలు వారికి అనుకూలంగా వచ్చాయాని బీఏసీ సమావేశంలో సీఎం కుప్పంలో ఓడిన తరవాత చంద్రబాబు ముఖం చూడాలని రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. మేము గొడవ చేస్తే ఆరు రోజులు నడుపుతాం అన్నారు.మహిళా సాధికారత లో టిడిపి తరుపు తరువాయి 2లో..

## సీఎం జగన్ తీరుతో రాష్ట్రానికి తీవ్ర నష్టం: చంద్రబాబు



అమరావతి: రాజధానిపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో రాష్ట్రానికి తీవ్రంగా నష్టం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. ఉపాధి అవకాశాలు పోవడంతో పాటు రాష్ట్ర ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతుందని ధ్వజమెత్తారు. కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక విషయంలో అధికార పార్టీ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెదేపా ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో వరదల వల్ల ముంపు ప్రాంతాల ప్రజలు తీవ్ర తరువాయి 2లో..



# హెల్త్ హెల్ప్ లైన్ 'హెచ్ పి హెచ్ ఆర్ దోస్త్ 'ప్రారంభం

## - ఉద్యోగుల సంక్షేమానికి హెచ్ పిసిఎల్ కృషి అభినందనీయం
## - హెచ్ పిసిఎల్ విశ్రాంత డైరెక్టర్ (హెచ్ ఆర్) వి.విజయ సారధి




ములగాడ : విశ్రాంత ఉద్యోగులకు హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్ పిసిఎల్) విశాఖ రిఫైనరీ అందిస్తున్న సేవలు నిరుపమానమని హెచ్ పిసిఎల్ విశ్రాంత డైరెక్టర్ (హెచ్ ఆ ర్) వి. విజయ సారధి అన్నారు. సోమవారం ఉదయం విశ్రాంత ఉ ద్యోగులకు ఉపయుక్తంగా వారి ఆరోగ్య అవసరాలకు ఉపయుక్తంగా తీర్చిదిద్దిన హెల్త్ హెల్ప్ లైన్ 'హెచ్ పి హెచ్ ఆర్ దోస్త్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే ఇటువంటి కార్యక్రమాన్ని విశ్రాంత ఉద్యోగులకు అందిస్తున్న మెదటి సంస్థగా హె పిసిఎల్ నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి, ఆరోగ్య పరిరక్షణకు హె చ్ పిసిఎల్ సంస్థ చూపుతున్న చొరవ తనకు ఆనందాన్ని ఇస్తోందన్నారు. హెచ్ పిసిఎల్ జిఎం(హెచ్ ఆర్) కె.నగేష్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఉపయుక్తంగా హెచ్ పి హెచ్ ఆర్ దోస్త్ కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఉద్యోగుల ఇంటి నుంచి మెడికల్ క్లెయిమ్ లు స్వీకరించడం, కాలానుగుణంగా వైద్య పరీక్షలు జరపడం, అత్యవసర సమయంలో ఆసుపత్రికి తీసుకువెళ్లడం, వైద్యుల కన్సల్టెన్సీ ఏర్పాటు చేయడం, అసుపత్రులతో సమన్వయం చేయడం వంటి సేవలను దీనిలో అందిస్తామన్నారు. హెచ్ పిసిఎల్ విశ్రాంత ఉద్యోగులు 95730 95720 నంబరుకు ఫోన్ చేసి ఈ సేవలను పొందవచ్చునన్నారు.అనంతరం విశ్రాంత డైరెక్టర్ విజయ సారధిని జిఎం(హెస్ఆర్) కె.నగేష్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# రహదారి భద్రతపై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన




సాగర్నగర్ (విజయభాను న్యూస్) : రహదారి భద్రతపై అవగాహన కలిగించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) మరియు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సయుక్తంగా స్థానిక బీచ్రోడ్డులో సోమవారం తేది:22-11-2021న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 150 మంది ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు ప్రోగ్రామ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్షేక్ ఆధ్వర్యంలో రహదారిపై భద్రతా ప్రమాణాలను, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై, శిరస్త్రాణం ధరించడంపై బ్యానర్లు ప్రధర్శించారు. అనంతరం రహదారి ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ ఆర్.కె.బీచ్ నుంచి ఉడా పార్క్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులను ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ అభినందించారు.




# సీఎం జగన్ తీరుతో రాష్ట్రానికి తీవ్ర నష్టం: చంద్రబాబు

ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఇప్పటివరకు 34 మంది చనిపోగా, 10 మంది గల్లంతయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు అవసరమైన సహాయ కార్యక్రమాలను అందించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు చేసినప్పటికీ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అజాగ్రత్త, ముందస్తు జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్లే ఇంత మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. తెదేపా ఆధ్వర్యంలో బృందాలు బాధితులకు అన్ని విధాల అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 23, 24 తేదీల్లో వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు వెల్లడించారు. జగన్ రెడ్డి పాలనపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. ఇళ్ల స్థలాలు, వాటిల్లో నిర్మించిన ఇళ్లను క్రమబద్ధీకరణ పేరుతో ఒక్కో పేద కుటుంబం నుంచి రూ.10 వేల నుంచి రూ.20 వేలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా ఆదాయం పొందాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. పేద కుటుంబాలు ఎవరూ ఈ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని.. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నెలరోజుల్లోగా ఉచితంగా పేదలకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

# బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు దక్కించుకున్న ఏపి

దేశానికే అదర్శమని కేంద్ర మత్సశాకా మంత్రి పురుషోత్తం రూపాలా అవార్డు ప్రధానోత్సవం సందర్బంగా ప్రశించించారని తెలిపారు. రాష్ట్రంలో వరద బాదితులకు ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తోందని సహాయక చర్యల్లో బాగంగా బాదితులకు నిత్యవసర సరుకులు, నగదు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయక కార్యక్రమాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గతంలో మాదిరిగా ఎటువంటి ప్రచార ఆర్బాటాలు లేకుండా సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రబుత్వం గ్రామానికి రూ500 ప్రకటించి థ్యాంక్యూ సిఎం సార్ అని ప్లెక్సీలు, కేక్ కటింగ్ లతో ప్రచారం హొరెత్తించిందని అన్నారు. సింపతీకోసం చంద్రబాబు ప్రాకులాట నిరాటంకంగా కొనసాగుతొంది. మెన్నటికి మెన్న అమిత్ షా ఫోన్ చేసారని చంద్రబాబు పెద్ద హడావిడే సృష్టించారు ఇప్పుడు తాజాగా రజనీకాంత్ ఫోన్ చేసి తెగ బాధపడిపోయారని, కొన్ని కన్నీటిబొట్లు కూడా కార్చారని ఒక వర్గం మీడియాలో ప్రచారం చేయించారు. చివరికి అదంతా తూచ్ అని తేలిపోయింది. ఇలాంటి చీప్ ట్రిక్స్ ను జనం అసహ్యించుకుంటారని తెలుసుకోవాలని హితవుపలికారు. సూపర్ క్రూయిజ్ సామర్ధ్యంతో 5 వ జెనరేషన్ ఫైటర్ (యుద్ధ విమానం) తయారీకి రంగం సిద్దమయ్యింది. ఏఎంసిఏ (అడ్వాన్స్ డ్ మీడియం కంబేట్ ఎయిర్ క్రాఫ్ట్) తయారీతో భారతదేశ మిటిటరీ అస్త్రాల సమర్ధ్యం మరింత బలీయం కానుందని అన్నారు. 5వ జెనరేషన్ యుద్ద విమానం తయారీతో భాతరదేశం అద్వితీయమైన ఘణత సాదించనుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్ కు అసంఘటిన కార్మిక రంగం నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పోర్టల్ కు అసంఘటిన కార్మికుల నుండి రిజిస్ట్రేషన్లు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని అన్నారు.

ఈ-శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆయా రంగ కార్మికులకు సంబందిత ఉపాది అవకాశాలు కల్పించే వీలుకలుగుతుందని అన్నారు.

# వికేంద్రీకరణ వల్లే అభివృద్ధి సాధ్యం

రాయలసీమ, ఉత్తరాంధ్ర, వెనుకబడిన ప్రాంతాలని శ్రీకృష్ణకమిటీ చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ అవసరమని శివరామకృష్ణన్ కమిటీ చెప్పిందని మంత్రి బుగ్గన అన్నారు. కోస్తాను వెనుకబడిన ప్రాంతంగా శ్రీకృష్ణ కమిటీ చెప్పలేదన్నారు. వికేంద్రీకరణ వల్లే అభివృద్ధి సాధ్యం. అందుకే అన్ని రాష్ట్రాలు వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చాయన్నారు.

మొదటి పేజీ తరువాయి

# సభాపతి సభను నిర్వహించే తీరు బాగోలేదు

నుంచి ఒక్క ఎమ్మెల్యే భవాని మాత్రం ఐదు నిముషాలు ఇచ్చారు.సీఎం జగన్ ను చూస్తే సభాపతి కి పూనకం వస్తుంది.బూతులు మంత్రి కొడాలి నాని.జోగిరమేష్..కాకినాడ ను దోచుకుంటున్న ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి నీతులు మాట్లాడుతున్నారు.సభలో లేని లోకేష్ కోసం మాట్లాడారు.నిబంధనలు ప్రకారం సభ లో లేని వ్యక్తి కోసం మాట్లాడకూడదు.సభ లో 'కారెక్టర్ యసాస్ "చేస్తూ డి.ఎన్.ఏ.టెస్ట్ చేయాలని ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.భువనేశ్వరి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.అటువంటి వారిపై మాట్లాడతారా అని ప్రశ్నించారు. ముందు రోజు మహిళా సాధికారత కోసం మాట్లాడి..తరవాత రోజు మహిళా కోసం మాట్లాడతారా సిగ్గు లేదా.అని ప్రశ్నిస్తున్నా. భువనేశ్వరి కోసం సభ లో అలా మాట్లాడటం దారుణం.నేను స్పీకర్ ను ప్రశ్నించాను..మీ భార్య పట్ల సోదరులు పట్ల..ఇలా మాట్లాడితే చర్య తీసుకోరా అని ప్రశ్నిస్తే..సభాపతి సమాధానం ఇవ్వలేదు.ప్రతి పక్ష నాయకుడు మాట్లాడుతుంటే మైక్ కట్ చేశారు.సభలో కౌరవ సభ లో వికటాహాసం చేస్తున్నారు.రేపు మరో మహిళకు జరగచ్చు.చెల్లిని తల్లిని గౌరవించలేని పరిస్థితిలో ఉన్నారు.పేర్ని నానికి ఇతర మంత్రులకు చెప్తున్నా.పతనం మొదలైనది.బాబాయ్ వివేకానంద రెడ్డి ని పొడిచి చంపి సహజ మరణం అన్నారు. వైకాపా అనుకూల టీవీ లో సహజ మరణం అని చూపించింది.దస్తగిరి నిజాలు మాట్లాడుతున్నాడు.అస్తులు విషయంలో హత్య జరిగింది.హత్య సమయంలోఎంపీ అవినాష్ అక్కడ ఉన్నారు.చాలా సింపుల్ గా ఉంటారు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు.అలాంటి కుటుంబాన్ని మాటలాడుతున్నారు.ఇక్కడో పెద్ద మనిషి .సర్వాధికారి.విజయసాయి రెడ్డి సహజ మరణం అన్నారు.ఇప్పుడు ఏ సమాధానం చెప్తారు. ఆటో వారికి డబ్బులు అని దోచేస్తున్నారు. ఎయిడెడ్ కాలేజీలను రద్దు చేయడం.మిషనరీ స్కూల్ నుంచి భూములు లాక్కోవడం వంటి పనులు చేస్తున్నావు.ఈ ప్రభుత్వం సీట్లు ఇవ్వదు.కొత్త స్కూల్ పెట్టలేరు వరుస తుఫానులు వస్తున్నాయి అంటే కాపాడలేరు.ఫెయిల్యూర్. మద్యం విషయంలో మాత్రం డేవలప్అ వుతున్నారు.వాక్ ఇన్ స్టోర్ అని ధర ఎక్కువ మద్యం అమ్మతారుట.ఈ నాసిరకం మద్యం తాగ లేక గంజాయి లాంటి బాట పడుతున్నారు.ఈ రోజు వేలకు వేల ఎకరాలు గంజాయి పండుతోంది. మేము గొడవ చేసే వరకు డిజిపి కి తెలియదా. మద్యం పెరు చెప్పి సాలున 6 వేల కోట్లు తాడేపల్లి పాలెస్ కు వెళ్తోంది.లీటర్ సారా వంద రూపాయలు అమ్ముతున్నారు.ఇసుక మాఫియా బినామీ కంపెనీ తో నడుపుతున్నారు.నేతలు అంతా ఇసుక వ్యాపారంలోకి దిగారు.అవ భూములు సేకరించారు.ఇరవై అడుగులో రోడ్లు టా. సామాన్యులు కడితే 40 అడుగులు రోడ్ ఉండాలి

ఇది ప్రశ్నిస్తే మైక్ ఇవ్వరు.స్టీల్ 70 వేలు..ఇసుక 60 వేలు పెడితే గాని ఇసుక రావడం లేదు.ఇవన్నీ మాట్లాడానికి మైక్ ఇవ్వరు.చక్కగా కట్టిన టీడుకో ఇల్లు ఇవ్వరు.రోడ్లు బాగోలేదు.టైర్ కంపెనీ కి మేలు జరిగింది.గుతేదారులకు లక్ష కోట్లు బకాయిలు.ఈ ప్రభుత్వం ఉండగా టెండర్ వెయ్యం అంటున్నారు. ఈ రోజు మద్యంలో 20 వేల కోట్లు టార్గెట్ పెట్టుకున్నారు..మళ్ళీ ఆ ఆదాయం పై అప్పు తెస్తారుట.6 వేల కోట్లు కోసం ..2 వెల కోట్లు ఇన్సూరెన్స్ చేస్తారట.3 లక్షల కోట్ల అప్పు ప్రస్తుతం రాష్ట్రానికి ఉంది.ముందు భువనేశ్వరికి క్షమాపణ చెప్పాలి.లేకపోతే నాయకులారా మీ బాగోతాలు బయట పెట్టాలిసొస్తుంది హెచ్చరిస్తున్న. 19న అసెంబ్లీ లో మాట్లాడిన వారిపై కేస్ నమోదు చేయాలి..నా మీద, పట్టాభి మీద కేస్ పెట్టారు. బోసు డీకే బ్రాండ్ పెరు మందు ఇస్తున్నారు.

డిజిపి కి సిగ్గు లేదా.మాజీ సీఎం కుమార్తె..మరో మాజీ సీఎం భార్య ను చట్ట సభల్లో అవమాన పరిస్తే డిజిపి కి వినిపించలేదు.సభ లో అవమాన పరిచిన ఆ నలుగురు మీద కేస్ పెట్టాలి.ఇక రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను కాలితో తన్నుతున్నారు.న్యాయస్థానం దేవస్థానం పేరుతో దేవాలయానికి వెళ్తుంటే అడ్డుకుంటున్నారు.మహిళలను హౌస్ అరెస్ట్ చేశారు.రాష్ట్రానికి ఒక రాజధాని ఉండాలి .

ఈ సీఎం ..ప్రతి పక్ష నేత గా ఉండి..అసెంబ్లీ ఇంకా భూమి తీసుకోవాలని చెప్పి ఇప్పుడు మూడు రాజధాని అంటారా.తూతూ మంత్రి స్మశానం అంటారు..ఇంకో మంత్రి గ్రాఫిక్ అంటారు.ఎవ్వరు ఏమాట్లాడిన రాజధాని అక్కడే ఉంటుంది. అందరూ సమక్షంలో శంఖుస్థాపన జరిగింది. విశాఖ రాజధాని పెరు చెప్పు భూములు కాజేస్తున్నారు. భీమిలి నుంచి బీచ్ రోడ్ వరకు విజయసాయి రెడ్డి కి ఎన్ని భూములు ఉన్నాయి నేను చెబుతాను.నాతో చర్చకు సిద్ధమా.ఒక మాజీ ఇన్ కం టాక్స్ అధికారి..ఒక న్యాయవాది కలసి భూములు దోస్తున్నారు.తప్పుడు మార్గాలు చూపి ప్రజలను దోచుకుంటున్నారు.బిజెపి వాళ్ళు కూడా రైతుల యాత్రకు మద్దతు ఇస్తాను అన్నారు హర్షణీయం.జగన్ అప్పుడు కాదు..ఇపుడు పాద యాత్ర చేయాలి .పోలీసులు లేకుండా.చంద్రబాబు హయాంలో తుఫాన్ వస్తే వెళ్లి అక్కడే సహాయక చర్యలు చేశారు.ఇప్పుడు నెల్లూరు లో కనీసం మంత్రులు కనిపించడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.చంద్రబాబు కి పదవి లేకపోతే ఆయన ఉండలేక పోవడం కాదు చంద్రబాబు కి పదవి లేక పోతే ఆయనకి కాదు నష్టం రాష్ట్రానికి నష్టం అలాంటి నాయకుడు లేక పోతే మన రాష్ట్రానికి నష్టం.కుప్పంలో 200 కోట్లు కుమ్మరించి గెలుస్తారా.పెద్ది రెడ్డి పెద్ద మనిషి అనుకున్న..పక్క రాష్ట్రంలో మనుషులు తెచ్చి ఓట్లు చేస్తారా. అసెంబ్లీ ఎన్నికలు కూడా అలాగే చేయాలి అనుకుంటున్నారు.పోలీస్ లు మూడు సింహాలకు గౌరవం ఇచ్చి విధులు నిర్వహించాలి.విశాఖ లో టిడిపి కార్యాలయం కు వచ్చి గంజాయి ఉందని సి ఐ ఈశ్వరరావు సోదాలు చేస్తారా.ఇది వారి ఇల్లు అనుకుంటున్నారా.పార్టీ కార్యాలయం మాకు దేవాలయం.ఏదో పొట్లం జేబులో పెట్టుకొచ్చి విసిరి దొంగ కేసులు పెడతారా.ఈ గంజాయి రవాణా లో పోలీసులకు వాటా ఉన్నాయి.పొలిసులు ఎస్కార్ట్ గా ఉండి గంజాయి రవాణా చేస్తున్నారు.గంజాయి తో దొరికిన వారి ఫోటో వేయాలి. గంజాయి రవాణా చేసే వారి అస్తులను జప్తు చేయాలి.మంచి యువ పోలీస్ అధికారులను గంజాయి ప్రభావ ప్రాంతాల్లో నియమించాలి.పోలిస్ డిపార్ట్ మెంట్ సవ్యంగా రాసుకోవాలి.రాబోయే రోజుల్లో జగన్ జైల్ కు వెళ్తారు..మీరు ఇంటికి వెళ్తారు.రేపు వచ్చేది మా ప్రభుత్వం అందరిని గుర్తు పెట్టుకుంటాం వదిలి పెట్టం.ఇలాంటి సిఐ ఈశ్వరరావు లను వదిలిపెట్టం.అమరావతి పాదయాత్రను ఎవ్వరు అడ్డుకోలేరు.వారు వెంకటేశ్వర స్వామి ని దర్శనం చేసుకుంటారు స్వామి దయ వల్లే అంతా సవ్యంగా జరుగుతుందని బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు దువ్వావరపు రామారావు, నియోజకవర్గ ఇన్చార్జులు కోరాడ రాజబాబు, పి.వి.జికుమార్,పీస్ నాయుడు, ఆళ్ల శ్రీనివాసరావు,వలిశెట్టి తాతాజి,పీవీ రమణ,పి సత్య వతి, కోనేటి సురేష్, ఊరుకుటి పైడరాజు, తదితరులు పాల్గొన్నారు,

# సమగ్రమైన బిల్లుతో మళ్లీ వస్తాం

మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చు ఎకరాకు రూ.2కోట్లు చొప్పున 50వేల ఎకరాలకు లక్ష కోట్లు అవుతుందని గత ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఈ ఖర్చు తాజా లెక్కల ప్రకారం అవుతుంది. పదేళ్ల తర్వాత ఈ లక్ష కోట్ల విలువ ఆరేడు లక్షల కోట్లు అవుతుంది. రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు ఇవ్వడానికి డబ్బులు లేకపోతే రాజధాని ఊహా చిత్రం ఎలా సాధ్యమవుతుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం సమంజసమేనా? మనకు, మన పిల్లలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయి? పిల్లలందరూ పెద్ద నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు వెళ్లాల్సిందేనా? ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో అతి పెద్ద నగరం విశాఖ. అక్కడ అన్నీ వసతులు ఉన్నాయి. వాటికి అదనపు హంగులు అద్దితే, ఐదారేళ్ల తర్వాత అయినా హైదరాబాద్ వంటి నగరాలతో పోటీ పడే అవకాశం ఉంది.రాష్ట్రం పూర్తిగా అభివృద్ధిలో పరిగెత్తాలనే తాపత్రయంతోనే విశాఖలో కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో శాసనసభ, ఒకప్పటి రాజధాని అయిన కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి, తద్వారా ప్రజలకు మంచి చేయాలని ఈ ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ క్రమంలో ఏమేం జరిగాయో అన్నీ చూశాం. రకరకాలు అపోహలు సృష్టించారు. న్యాయపరంగా చిక్కులు ఎదురయ్యేలా చేశారు. ఇటువంటి నేపథ్యంలో ఈ ప్రకటన చేయాల్సి వస్తోంది" "రాజధానుల బిల్లు ఆమోదం పొందిన వెంటనే, మూడు ప్రాంతాలకు న్యాయం చేసేలా మూడు రాజధానుల ప్రక్రియ ప్రారంభమై ఉంటే, ఈ రోజు దాని నుంచి మంచి ఫలితాలు ఈపాటికే అందుబాటులోకి వచ్చి ఉండేవి. నాటి శ్రీబాగ్ ఒడంబడిక స్ఫూర్తితో వెనుకబడిన ఉత్తరాంధ్ర సహా అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం. అందుకే వికేంద్రీకరణ బిల్లును ప్రవేశపెట్టాం. గతంలో కేంద్రీకరణ ధోరణులను ప్రజలు ఎంత వ్యతిరేకించారో 2019 సార్వత్రిక ఎన్నికల ద్వారా ప్రస్ఫుటంగా వ్యక్తమైంది. మరోసారి హైదరాబాద్లాంటి సూపర్ క్యాపిటల్ మోడల్ వద్దే వద్దని, అటువంటి చారిత్రక తప్పిదానికి ప్రభుత్వం పాల్పడరాదని, ప్రజల తీర్పు స్పష్టం చేసింది. అందుకే వికేంద్రీకరణ సరైన విధానమని నమ్మి అడుగులు వేశాం. అన్ని ప్రాంతాలు, కులాలు, మతాలు వీరందరి ఆశలు, ఆకాంక్షలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నది కాబట్టే ఈ రెండేళ్ల కాలంలో జరిగిన అన్ని ఎన్నికల్లో మన ప్రభుత్వాన్ని మనసారా దీవించారు. అయితే, వికేంద్రీకరణ సంబంధించి అనేక అపోహలు, అనుమానాలు, కోర్టు కేసులు, న్యాయపరమైన వివాదాలు, దుష్ప్రచారాలు చేశారు. వికేంద్రీకరణ మంచిదని నమ్మి అడుగులు వేశాం. ఈ నేపథ్యంలో వికేంద్రీకరణ అవసరాన్ని మూడు రాజధానులకు సంబంధించిన బిల్లులోని ప్రభుత్వ సదుద్దేశాన్ని విపులంగా వివరించేందుకు, చట్ట, న్యాయపరంగా అన్ని సమాధానాలను బిల్లులోనే పొందు పరిచేందుకు, బిల్లులను మరింత మెరుగు పరిచేందుకు విస్తృతంగా వివరించేందుకు ఇంతకు ముందు ప్రవేశపెట్టిన బిల్లు వెనక్కి తీసుకుంటున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పూర్తి సమగ్రమైన మెరుగైన బిల్లుతో సభ ముందుకు వస్తాం" అని సీఎం జగన్ శాసనసభలో ప్రకటన చేశారు.

# కార్యదర్శులు మీ ఇంటిలాగే సచివాలయాలను కూడా శుభ్రంగా ఉంచండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వార్డు సచివాలయ కార్యదర్శులు తమ ఇంటిని శుభ్రంగా ఉంచినట్లే మీ సచివాలయాలను కూడా శుభ్రంగా ఉంచాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఐదవ జోన్ 44వ వార్డు పరిధిలోని అక్కయాపాలెం 80అడుగుల రోడ్డు, అబిద్ నగర్ పరిసరాలలో పర్యటించారు. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులోని సెంటర్ డివైడర్లో వ్యర్థాలు ఎక్కువగా ఉండడాన్ని గమనించి వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. త్రాగు నీటి పైపుల రిపేరు కొరకు తీసిన గోతులను వెంటనే పూడ్చాలని, లేని యెడల సంబందిత కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాల చుట్టూ, వాహనాల కింద వ్యర్ధాలను శుభ్రం చేయాలని, లేదా వాహన యజమానిచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని, వాటికి ప్రత్యేక డ్రైవ్ పెట్టి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. అబిద్ నగర్ పార్కు నిర్వహణ మరింత మెరుగుగా తీర్చిదిద్దాలని పార్కు నిర్వాహకులకు తెలియజేశారు. వార్డులో ఉన్న అపార్ట్మెంట్ వాసుల నుండి యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నదీ లేనిదీ కార్యదర్శులను అడిగితెలుసుకున్నారు. వార్డులో డెంగ్యూ కేసులు ఎన్ని వస్తున్నాయి అని మలేరియా ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్నందున డెంగ్యూ, మలేరియా పై అవగాహన్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు సీజనల్ వ్యాధులైన

మలేరియా, డెంగ్యూలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని యాంటీ లార్వా పై శ్రద్ధ వహించి అవగాహన కల్పించాలన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న కళ్యాణ మండపాలలోని, బహిరంగ ప్రదేశాలలో వేడుకలు చేసుకునేవారిని ఆ చుట్టు ప్రక్కల వ్యర్థాలు వేయకుండా నివారించాలని, వారికి ముందురోజే సూచనలు ఇవ్వాలని కార్యదర్శులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎఎంఒహెచ్-5 డాక్టర్ రాజేష్, కార్యనిర్వాంహక ఇంజినీరు శ్రీనివాస్, టిపిఎస్ విజయ్ కుమార్, బయోలజిస్ట్ దొర, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగితే సాగదు ఈ ప్రయాణం... పడవలసిందే పాటు?





అరకులోయ : పర్యాటక కేంద్రమైన అరకు గాటి రోడ్డు ప్రధాన రహదారి అనంతగిరి మొదలుకొని అరకు వ్యాలీ వరకు అడుగడుగున మూడుకు నిండా గుంతలే.

అరకు అందాలను తిలకించేందుకు వస్తున్న పర్యాటకులు అలాగే స్థానికేతర వాహన చోదకులు ప్రయాణించాలంటే నరకయాతన పడాల్సిందేనని పలు వురు పర్యాటకులు గిరిజన ప్రజలు వాపోతున్నారు. విదేశాల నుంచి దూర ప్రాంతాల నుంచి వస్తున్న వాహన చోదకులు రాత్రిలో ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనాలు ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారులు ప్రాణం చేతులు పెట్టి ప్రయాణం సాగించవలసి వస్తుందని పలువురు వాహన చోదకులు వాపోతున్నారు.

ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమస్య ఈ రోడ్డు దుస్థితి కనబడలేదా అంటూ ఆవేదన వ్యక్త పరిచారు.

# గిరిజన భవన్‌లో స్థానిక మండల సర్పంచుల సమావేశం



పాడేరు : స్థానిక మండల సర్పంచుల సమావేశం స్థానిక గిరిజన భవన్ లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో ఉన్నా 15 వ ఆర్థిక సంఘం నిధులు కనీశం పంచాయితీలకు తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మల్లింపు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. గతంలో పంచాయతీలలో ఉన్నా 14 వ ఆర్థిక సంఘం నిధులు కూడా ఇలాగే పథకాలకు మళ్లించారని తెలిపారు. తమ పంచాయతీ లకు మంచినీరు సదుపాయం, పారిశుధ్యం మరియు ఇతర అభివృద్ధి పనులు చేసుకోలేక గ్రామాలలో పర్యటనలు కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి సర్పంచ్ ల యొక్క విన్నపం, గ్రామ పంచాయితీ లకు కేటా యించిన ఆర్థిక సంఘం నిధులు దారి మల్లింపు చేయకుండా పంచాయితీ లకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ అభివృద్ధి కికృషి చేయాలని లేని పక్షంలో గ్రామ పంచాయతీ ల నుండి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులకు అన్నివేలలా హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుం దని డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు అన్నారు. మండలంలో రామన్న పాలెం గ్రామం పాడిరైతు రాజాన ప్రసాద్ కు చెందిన ఆవు మృతి చెందడంతో పాడిరైతుకు రూ. 60 వేలు చెక్ ను ఆయన సోమవారం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్ని డెయిరీల కంటే హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు అధిక ధర చెల్లిస్తుం దన్నారు. ఈ కార్య క్రమంలో డెయిరీ ఫీడ్ ప్లాంట్ జి ఎమ్ నాగరాజు, అచ్యుతా పురం శాఖ డెయిరీ మేనేజర్ కూం(డ్రపు శేషు, పాడిరైతులు మోహన్ రావు, అప్పారావు, ప్రసాద్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చైల్డ్ దినోత్సవం సందర్భంగా

## 35వ వార్డు లో సాకల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటల పోటీలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 35వ వార్డు లో అంతర్జాతీయ చైల్డ్ దినోత్సవం సందర్భంగా 35 వార్డు లో పిల్లలు కు సాకల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలు ఆటలు పోటీలు నిర్వహించారు. తదనంతరం బహుమతి లు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా పిల్లలు కు బహుమతి ప్రదానం చేశారు మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు అని పిల్లలు కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ %ా% జగన్ మోహన్ రెడ్డి గారు నాడు నేడు ద్వారా 35000 వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి నవ భారత పౌరులు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు మన రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించుచున్నారు. అలాగే 35 వార్డు లో ప్రజలు సంక్షేమ కోసం ఆలోచించి అధికారులు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జివియంసి కార్పొరేటర్ వైయస్ఆర్‌సిపీ ప్రజా ప్రతినిధి విల్లూరి భాస్కర రావు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 35వవార్డు వైయస్ఆర్‌సిపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని హాజరయ్యారు.

# గురునాధరావుకు ఘన నివాళి



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి దివగంత గుడివాడ గురనాధరావు వర్ధంతి జరిగింది. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నివాళులు అర్పించారు. ముం దుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం పట్టణ వైసీపీ అద్యక్షులు మందపాటి జానకిరామరాజు కొణ తాల మురళీ కృష్ణ సూరిశెట్టి రమణ అప్పారావు, కార్పోరేటర్ మంద పాటి సునీత మాట్లాడారు. శాసన సభ్యునిగా మంత్రిగా, పార్ల మెంట్ సబ్యునిగా ఈ ప్రాంతానికి గురునాధరావు విశేష సేవలం దించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్లి రత్నకుమారి, చవితిని కాంతం, గోవింద, గైపూరి రాజు, బొడ్డేడ శివ, పెతకంశెట్టి జగన్మోహన రావు, ఏడవాకల నారాయణరావు పాల్గొన్నారు.

# పరవాడ శివాలయంలో ప్రత్యేక పూజలు

**- భారీ అన్న సమారాధన - విశేష స్పందన**

**- ముఖ్య అతిథిగా ఎంపీపీ పైల పద్మలక్ష్మి శ్రీనువాస్**



పరవాడ (విజయభాను న్యూస్) : కార్తీక మాసం 3 వ సోమవారం సందర్భంగా పరవాడ మల్లికార్జున స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగియి. పరవాడ ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహాన్యాస ఏకాదశ అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే స్వామి వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని ప్రాంతల లో వరదలతో అతలాకు తలమై అతివృష్టి తో ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు , వారందరూ ఈ వరద ముంపు నుంచీ సురక్షితమై త్వరితగతిన కోలుకోవాలని ఆ పరమేశ్వరుడు ని వేడుకున్నట్టు తెలిపారు. అనంతరం ఆలయం వద్ద పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు మరియు దాతల సహ కారం తో నిర్వహించిన భారీ అన్న సమారధన కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ అన్న సమా రాధనకు ప్రజలు వద్ద నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి చుక్క రాము నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావూ, చల్ల కనకరావు, పెందుర్తి అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, వార్డ్ మెంబెర్ లు పోతాల అప్పలనాయుడు, గండి ఈశ్వరవు, అయ్యప్ప స్వామి లు, గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూకాంబికా అమ్మవారికి ధాన్యాభిషేకం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణంలో నూకాంబిక అమ్మవారికి ధాన్యాభిషేకం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో అమ్మవారి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ పూజలు నిర్వహించినట్లు కార్యనిర్వాహాధికారి లక్ష్మీనగేష్ తెలిపారు. రుత్వికులు పేడ జగదీష్ శర్మ ఆద్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం మహా మృత్యుంజయ హెూమం రుద్ర యజ్ఞం, చేసారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అభిషేకంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాలు కిటకిట

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : నగర పరిధిలోని పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం మూడో ఆదివారం కావడంతో నగరం, జిల్లా నుంచే కాకుండా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వందల మంది సందర్శకులు తరలివచ్చారు. నగర పరిధిలోని ఆర్కే బీచ్, వుడా పార్క్, కైలాసగిరి, తెన్నేటి పార్క్, జూ పార్క్‌కు సందర్శకుల తాకిడి భారీగా పెరిగింది. జూ పార్క్‌లో చిన్నారులు, పెద్దలు అన్న తేడా లేకుండా సందడి చేస్తూ కనిపించారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 45 వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందనీ ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపు లో 120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి జగన్నాధ రావు, టి జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్ ఎన్ మూర్తి, కె చంద్ర శేఖర్, కే వి భానోజిరావు, కె. శ్రీని వాసరావు, మరియు ఫౌండేషన్ సభ్యులు గంధ రాము, అశోక్, వి.శ్రీనివాసరావు, వి.రాంబాబు, లక్ష్మణరావు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S. 867/2020**

**Between :**

**Sri Korangi Appala Raju ....Plaintiff**

**And:**

**Sri Peela Srinivasu ... Defendant**

**NOTICE**

**To,**

**Sri Peela Srinivasu, S/o Peela Venkataramana, Hindu, aged about 58 Years, Occ; Lab Technician, Grade-II, PHC Penugollu, Visakhapatnam Dist, Residing at Peela Somebu Street, Gavarapalem, Anakapalli, Visakhapatnam-531001.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of money an amont based on promissory note dated on 30-10-2019 with subsequent interest and costs and other reliefs. you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **25-11-2021 at 10.30 AM**, for your appearance on that day the suit will be heard and determined in your absence exparte as per law.

**P.R.VARMA,**
**Advocate,**
**Flat No: 204, P.V.G Towers**
**Seethammadhara,**
**Visakhapatnam -530013,**
**Cell : 9581216957**

**NOTICE**

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**E.P.NO: 187/2019 in L.A.O.P.NO: 165/1993**

**Between :**

**Smt. Koneti Chittemma and others ...Claimant's/D.H.R.'S**

**And:**

**Special Tahsildar, Land Acquisition,Visakhapatnam. ... JDR-1/Referring Officer**

**2. M /s. Crips Therapeutics (P) Ltd, Pendurthi; rep. by its Technical Director, D.No:47-11-25, Dwarakanagar, Visakhapatnam. ...Claimant-18 / 2nd Respondent/JDR-2**

**To**

**M/s.Crips Therapeutics (P) Ltd, Pendurthi; rep. by its Technical Director, D.No:47-11-25, Dwarakanagar, Visakhapatnam.**

Whereas the DECREE Holders has instituted land acquisition execution proceedings against you for the relief mentioned in the EP. You are hereby summoned to appear in this Court on **29-11-2021 day at 10.30 A.M.** to answer the land acquisition execution claim and you are directed to produce all evidences and produce all documents on that day all documents upon which you intend to rely in support of the defense. Take notice that in default of your appearance on the day afore mentioned the execution proceedings will be heard and determined in your absence.

**PYDI GANGOPADHYAYA**
**Advocate,**
**VISAKHAPATNAM.**
**Cell No :8008537885**

**NOTICE**

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**E.P.NO: 188/2019 in L.A.O.P.NO: 166/1993**

**Between :**

**Dogga Suribabu and other ...Claimant's/D.H.R.'S**

**And:**

**Special Tahsildar, Land Acquisition,Visakhapatnam. ...Referring Officer/JDR-1**

**2. M /s. Crips Therapeutics (P) Ltd, Pendurthi; rep. by its Technical Director, D.No:47-11-25, Dwarakanagar, Visakhapatnam. ...Claimant-2/2nd Respondent/2nd JDR**

**To**

**M/s. Crips Therapeutics (P) Ltd, Pendurthi; rep. by its Technical Direc000tor, D.No:47-11-25, Dwarakanagar, Visakhapatnam.**

Whereas the DECREE Holders has instituted land acquisition execution proceedings against you for the relief mentioned in the EP. You are hereby summoned to appear in this Court on **29-11-2021 day at 10.30 A.M.** to answer the land acquisition execution claim and you are directed to produce all evidences and produce all documents on that day all documents upon which you intend to rely in support of the defense. Take notice that in default of your appearance on the day afore mentioned the execution proceedings will be heard and determined in your absence.

**PYDI GANGOPADHYAYA**
**Advocate**
**Visakhapatnam**
**Cell No :8008537885**

# విజయభాను సంపాదకీయం

## రైతు విజయం

కేంద్ర మూడు నూతన సాగు చట్టాల రద్దు నిర్ణయం రైతు పోరాట ఘన విజయం. స్వాతంత్ర్య భారతాన సల్పిన ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అపూర్వ ఘట్టం. నల్ల చట్టాల రద్దు కోరుతూ సంవత్సర కాలంగా ఢిల్లీ సరిహద్దుల్లో లక్షలాది రైతులు బైఠాయించి ఆందోళనలు నిర్వహిస్తున్నా మొండిగా వ్యవహరించింది మోడీ సర్కారు. ఆందోళన చేస్తున్న అన్నదాతలపై పాశవిక నిర్బంధాలకు, కిరాతక దాడులకు ఒడిగట్టింది. రోజు రోజుకూ ఆసేతు హిమాచలం రైతు ఉద్యమం సంఘటితమవుతున్నదని గ్రహించిన మీదట ఇక తలవంచక తప్పదని భావించి శుక్రవారం స్వయంగా ప్రధాని రంగంలోకి దిగి మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేశారు. బిజెపి ఏమి చేసినా దాని వెనుక కచ్చితంగా రాజకీయ ప్రయోజనం ఉండి తీరుతుంది. ఏడాదిగా అప్రతిహతంగా సాగిస్తున్న రైతు ఆందోళనను చిన్న చూపు చూసిన బిజెపి, రైతాంగంలో, ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలను ఇటీవలి ఉప ఎన్నికల్లో చవి చూసింది. లఖింపూర్ ఖేరి మారణకాండ, కోర్టు మందలింపులు బిజెపి ని ఇంటా బయటా రోడ్డుకీడ్చాయి. ఇప్పటికీ వెనక్కి రాకపోతే త్వరలో ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల్లో పార్టీ పుట్టి మునగడం ఖాయమని తలచి చట్టాల రద్దుకు ఉపక్రమించిందనేది బహిరంగ రహస్యం.

చట్టాల రద్దుపై జాతి నుద్దేశించి చేసిన ప్రకటనలోనూ ప్రధాని తన మాటల గారడీని వదిలిపెట్టలేదు. రైతుల సంక్షేమం కోసమే చట్టాలను తెచ్చినప్పటికీ, కొన్ని వర్గాల రైతులకు సర్ది చెప్పలేకపోయామని పేర్కొని, అసలు చట్టాల్లో తప్పేమీ లేదంటూ నల్ల చట్టాలను తెల్లగా మార్చే ప్రయత్నం చేశారు. స్వేచ్ఛా మార్కెట్ కోసం ఎఎంసి రద్దు, కాంట్రాక్టు సేద్యం, నిత్యావసరాల నిల్వలపై పరిమితుల ఎత్తివేతకు ఉద్దేశించిన చట్టాలు కార్పొరేట్ల విచ్చలవిడి దోపిడీకి ఊతం ఇచ్చేవి. ఇప్పటి వరకు కొన్ని పంటలకు ఉన్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను హరించేవి. ఈ నేపథ్యంలో చట్టాలు చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసమన్న ప్రధాని వాక్కు నయవంచన. రాజ్యాంగం ప్రకారం సమాఖ్య వ్యవస్థలో వ్యవసాయం రాష్ట్రాల పరిధి లోని అంశం. రాష్ట్రాలను పట్టించుకోకుండా, రైతులతో సంప్రదించకుండా ఏకపక్షంగా చట్టాలు చేశారు. ఈ వాస్తవాలను మోడీ తన ప్రకటనలో ప్రస్తావించకుండా దాచారు. వినాశకర చట్టాలు తెచ్చినందుకు ప్రధాని రైతులకు క్షమాపణ చెప్పలేదు. తెచ్చిన చట్టాలను అమలు చేయనందుకు కార్పొరేట్లకు క్షమాపణ చెప్పారు. ప్రస్తుతానికి చట్టాలను రద్దు చేసినా, ఇంకా వాటి ముప్పు తొలగి పోలేదని ప్రధాని మాటల్లో స్ఫురిస్తోంది.

రైతులు కేవలం మూడు సాగు చట్టాల రద్దు కోసమే ఉద్యమం చేయడంలేదు. అన్ని పంటలకూ ఎంఎస్‌పి ని చట్టబద్ధ హక్కు చేయాలంటున్నారు. ప్రధాని ప్రకటనలో ఎక్కడా ఎంఎస్‌పి ప్రస్తావన లేదు. విద్యుత్ సవరణల చట్టం రైతులకు హానికరం. ఆ సవరణలను సైతం రద్దు చేయాలని రైతులు అడుగుతున్నారు. మూడు చట్టాల రద్దు ప్రధాని ప్రకటనతోనే జరగదు. పార్లమెంట్ ఆమోదించిన చట్టాలను రద్దు చేయాలంటే తిరిగి పార్లమెంట్‌లోనే చేయాలి. ఈ నెలాఖరులో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఆ ప్రక్రియ కొనసాగిస్తామన్నారు ప్రధాని. అప్పటి వరకు వేచి చూస్తామన్న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నిర్ణయం సముచితమైనది. ఉద్యమ ప్రధాన డిమాండ్ ఎంఎస్‌పి కి చట్టబద్ధత మీదా తేల్చుకోవాలన్న ఎస్‌కెఎం యోచన సరైనది. నలభై రైతు సంఘాలు కలగలిసిన ఎస్‌కెఎం నాయకత్వంలోని ఉద్యమం, ఆ పోరాటానికి అందుతున్న విశాల మద్దతు బృహత్తరమైనది. అంతటి ఒత్తిడి ఫలితంగానే విధి లేక కేంద్రం చట్టాల రద్దుకు దిగొచ్చింది. తమ ఉద్యమం తమ కోసమే కాదని, ప్రజలందరి కోసమని రైతులు నినదిస్తున్నారు. కార్మిక కర్షక ఐక్యత కూడా ఈ సందర్భంలో వెల్లివిరిసింది. కార్పొరేట్లకు, వాటి అనుకూల ప్రభుత్వాలకు రైతు ఉద్యమం సింహస్వప్నంగా నిలిచింది. సుదీర్ఘ పోరాటంలో 750 మంది అమరులు కావడం మామూలు విషయం కాదు. మహత్తర రైతు ఉద్యమం అభినందనీయమైనది. ఇక్కడితో ఆగకుండా వ్యవసాయ, రైతు రక్షణకు మరింత ఉధృతంగా సంఘటిత ఉద్యమం కొనసాగితేనే అసలైన లక్ష్యం సిద్ధిస్తుంది.

# రాష్ట్రానికి పట్టిన పిశాచాలు అంతం కావాలంటూ మాంత్రిక పూజలు

**-- సీఎం జగన్, కొడాలి నాని, అంబటి రాంబాబులు పిశాచాలవలె రాష్ట్రాన్ని పీడిస్తున్నారు**

**-- విశాఖ జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయం లో వినూత్న నిరసన**



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, పిశాచాలు అంతం కావాలంటూ విశాఖపట్నం టిడిపి ప్రధాన కార్యాలయంలో వినూత్నంగా క్షుద్ర పూజలు నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సతీమణిపై దర్భాషలాడిన పాపానికి మాంత్రికుడి దండన, ఎన్టీఆర్ విగ్రహం కాళ్లపై పడి క్షమాపణలు చెప్పించిన మాంత్రికుడు. సీఎం జగన్, మంత్రి కొడాలి నాని,అంబటిరాంబాబు, వల్లభనేని వంశీ, విజయసాయిరెడ్డి ల వేషధారణలో నిరసన చేసిన విశాఖ దక్షిణ నియోజక వర్గ టిడిపి శ్రేణులు. ఎన్టీఆర్ విగ్రహం కళ్ల పై పడి క్షమాపణ చెప్పించిన మాంత్రికుడు గా టిడిపి నేత పాడుగుకుమార్ ఈ కార్యక్రమంలో హాజరైన వారు మహమ్మద్ నజీర్, ప్రణబ్ గోపాల్, ఎల్లపు శ్రీనివాసరావు, విల్లూరి చక్రవర్తి, చింతపల్లిచిన్న పోలారావు, అబ్దుల్ హనీఫ్, రాజకుమార్, దాసని సత్యనారాయణ, సీఎం రమణ, మైలపల్లి శ్రీనివాసరావు, కోన చిన్న,బొట్ట పరదేశి యాదవ్,బుచ్చరామ్ రెడ్డి, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, బంటుమిల్లి సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు,



# సమాజంలో ఫార్మశిస్టుల పాత్ర కీలకం




విశాఖపట్నం : సమాజంలో ఫార్మశిస్టుల పాత్ర ఎంతో కీలకమని రఘు ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పాండా అన్నారు, సోమవారం 60 జాతీయ ఫార్మశీ వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులతో కలసి నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్‌లోని రఘు విద్యాసంస్థల కార్యాలయం నుంచి ఫార్మశీ కళాశాల విద్యార్థులతో ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జగదీష్ పాండా మాట్లాడుతూ వైద్య రంగ వ్యవస్థలో ఫార్మశిస్టులు అతర్భాగమన్నారు. దేశ ఆరోగ్య పరిరక్షణలో వీరు అంతర్వాహినిగా నిలుస్తారన్నారు. ప్రజలకు ఫార్మశీ రంగం,ఫార్మశిస్టుల ప్రాధాన్యతను తెలియజేసే విధంగా ఈ ర్యాలీ సాగింది. విద్యార్థులు ఉత్సాహగా నినాదాలు ఇస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. రామ్‌నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ మీదుగా డాబాగారెడ్స్ వరకు సాగింది. విద్యార్థులు ఫార్మశీ దినోత్స ప్రాధాన్యతను తెలియజేసే విధంగా ప్లకార్డులు, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆక్సా జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.





సోమవారం జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి కి రెండవ జత నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన ఎం ఎల్ సి అభ్యర్థులు వరుదు కల్యాణి, చెన్నుబోయిన శ్రీనివాస రావు(వంశీ కృష్ణ శ్రీనివాస్)..

# అడ్వెంచర్ టూరిజం భేష్

**కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి అనిల్ కుమార్ ఝూ**



చింతపల్లి (విజయభాను న్యూస్) : తాజంగి అడ్వెంచర్ టూరిజం చాలాబాగుందని కేంద్ర గిరిజన వ్యవహారాలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ కుమార్ ఝూ కితాబిచ్చారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే తో కలిసి తాజంగిలో రూ.35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులు సోమవారం పరిశీలించారు. తాజంగి జలాశయం వద్ద జిప్ లైనర్ ఎక్కారు. బోటుషికారు చేశారు. అనంతరం రూ.21కోట్లతో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రేసిడెన్సియల్ పాఠశాల నిర్మాణపు పనులు పరిశీలించారు. ఎన్ని భవనాలు, తరగతి గదులు ఎన్ని, ఎంతమంది విద్యార్థులు ఉంటారని అడిగి తెలుసు కున్నారు.ఎకో కాఫీ పల్పర్ యూనిట్ సందర్శించారు. ఆ తరువాత ఐటిడిఎ గిరిజన గర్భిణీ స్త్రీలు వసతి గృహం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ , ట్రైకార్ ఎం.డి. ఈ రవీంద్రబాబు, గురుకులం కార్యదర్శి డా.కె.శ్రీకాంత్ ప్రభాకర్, ఐటిడిఎ ఎపిఓ వి.ఎస్.ప్రభాకర్, గిరిజన సంక్షేమశాఖ ఎస్ ఈ ఎస్.శ్రీనివాస్, టి సి ఆర్ మరియు టి ఎం డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





విజయవాడ పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఆలిండియా ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్.. రెండోరోజు పోటీలలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వేస్ వర్సెస్ చెన్నై జట్ల మధ్య జరుగుతున్న పోటీలను తిలకిస్తున్న డిప్యూటి సీఎం, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్,తదితరులు. అనంతరం క్రీడాకారులను అభినందించారు.



# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/-విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నం కు చెందిన బి.యస్.ప్రసాద్ శ్రీమతి కృష్ణవేణి దంపతులు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో డిసెంబరు 14వ తేదీన బలుసు. సూర్య సత్య రాధ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు
# విశాఖపట్నం జిల్లా జట్టు ఎంపిక



గాజువాక (విజయభాను న్యూస్) : శ్రీకాకుళంలో డిసెంబర్ 5వ తేదీ జరుగనున్న రాష్ట్ర స్థాయి బాడీబిల్డింగ్ పోటీలలో పాల్గొనేందుకు విశాఖపట్నం జిల్లా జట్టు ఎంపిక జరిగినట్లు విశాఖ జిల్లా ఫిట్నెస్ బాడీబిల్డింగ్ అసోసియేషన్ తెలిపింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం, జిల్లా అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ వీరహనుమాన్ వ్యాయామండలిలో సోమవారం జరిగిన ఈ ఎంపికలో విశాఖపట్నం జిల్లా నుండి 16 మంది బాడీబిల్డర్స్ శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మంచి ప్రతిభ ను ప్రదర్శించి విశాఖ కు మంచి పేరు తేవాలని క్రీడాకారులను కోరారు.

## వైభవంగా గౌరీ పరమేశ్వరుల కళ్యాణం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణంలో గవరపాలెం దేవుని తోటలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ గౌరీ పరమేశ్వర కళ్యాణం ఘనంగా నిర్వహించారు, నూకాంబిక దేవస్థానం మాజీ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస రావు దంపతులు ఈ కల్యాణ లో పాల్గొ న్నారు. లోకకల్యాణార్థం. ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకే ఈ కళ్యాణం నిర్వహించామని ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. పురోహితుల మంత్రోశ్చ రణల మధ్య ఆ ప్రాంతం శోభాయ మానంగా మారింది.

# 3వ కార్తీక మాసం సందర్భంగా ప్రసాదం వితరణ



పరవాడ (విజయభాను న్యూస్) : కార్తీక మాసం 3వ సోమవారం సందర్భంగా పరవాడ అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం నాయుడు స్వామి పీఠం వారి ఆర్థిక సహాయంతో శ్రీశ్రీశ్రీ బ్రాహ్మణీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద శివాల యానికి వెళ్లి వచ్చే భక్తులకు ప్రసాదం పంపిణీ చేసారు. నాయుడు స్వామి పీఠం సభ్యులు చేసే సేవలును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయుడు స్వామి (గురు స్వామి), శ్రీను స్వామి (పీఠాధి పతి) మరియు పీఠం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మాతృభాష వలంటర్లను రెన్యూవల్ కై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### - బకాయి వేతనాలు వారం రోజుల్లో చెల్లించుటకు ఐ.టి.డి.ఏ అధికార్లు హామీ
### - హామీ అమలు చేయకపోతే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరిక



పాడేరు (విజయభాను న్యూస్) : ఆదివాసీ మాతృభాష విద్య వాలంటర్ల ను రెన్యువల్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స హెచ్చరించారు.

గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ మాతృభాష విద్య వలంటర్లను రెన్యువల్ చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ జూనియర్ కాలేజ్ మైదానం నుండి ఐ. టి.డి.ఏ కు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు.గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు పి.లక్కు అధ్యక్షత వహించగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీ మాతృభాష విద్య అభివృద్ధి పై నిర్లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆదివాసీ మాతృభాష విద్య వాలంటర్ల ను రెన్యువల్ పై కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయలేదాని, రెన్యూవల్ చేయకుండా బాధ్యత రహితంగా రాష్ట్రంలో ప్రభుత్వ వైఖరి ఉందని విమర్శించారు. మాతృభాష అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.గత ఏడాది నిర్వహించిన 3 నెలల విధులకు చెల్లించవల్సిన వేతనాలు గత 9 నెలలుగా బకాయి ఉందని,విద్య వలంటర్లను కార్యాలయం చుట్టూ తిప్పుతూ నేటికి చెల్లించలేదని అన్నారు.ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 వందల గ్రామంలో ఆదివాసీ మాతృభాష విద్య సంస్థలు ముతపడ్డాయని,విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో 708 గ్రామంలో 8వేలమంది ఆదివాసీ చిన్నారులకు మాతృభాష అందని ద్రాక్ష గా మారిందని, చిన్నారులు డ్రాఫ్ అవుట్ పెరుగుతుందని అన్నారు. విద్య ప్రాథమిక హక్కు,మాతృభాష లోనే విద్య బోధన చేయాలని విద్య నూతన విద్య హక్కు చట్టంలో పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం నేటికి మాతృభాష విద్య బోధనకు నిధులు మంజూరు చేయలేదని, ఫలితంగా మాతృభాష విద్య వాలంటర్ల కుటుంబ సభ్యులు రోడ్ మీద పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.పృథ్వీ రాజు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, ఆదివాసీ మాతృభాష విద్య వాలంటర్ల సంఘం నాయకులు నాయుడు, ఎం.చిట్టిబాబు, శ్రీను, బంగారయ్య, చిట్టిబాబు, చిన్నారవు, చంద్రయ్య, చంద్రకళ, కుమారి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. వారం రోజుల్లో బకాయి జీతాలు చెల్లిస్తాం. ఆదివాసీ మాతృభాష విద్య వాలంటర్ల కు బకాయి ఉన్న 3 నెలల జీతాలు వచ్చే 3 వారం రోజుల్లో చెల్లిస్తామని, రెన్యూవల్ కోసం ఉన్నత అధికారులకు సిపర్స్ చేస్తామని డి.డి ఆపిస్ పరిపాలన అధికారి తో మాట్లాడుతూ పిఓ ఐ.టి.డి.ఏ హామీ ఇచ్చారని ప్రకటించారు.

## క్రీడాకారిణి కవిత కు
# సాహూ మహారాజ్ ఆర్థిక సహాయం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : అంత ర్జాతీయ బాక్సింగ్ క్రీడా కు ఎంపికైన పరవాడ కవిత కు సాహూ మహారాజ్ దళిత యువజన సేవా సంఘం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

మండలంలోని నాగయ్య పేట పంచాయతీ శివారు సీతంపేట గ్రామానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారిణి పరవాడ కవిత కు అంతర్జాతీయ క్రీడలకు వెళ్లేందుకు ఇప్పటికే పలువురు దాతల సహాయం అందజేశారు. ఇదిలా ఉండగా సోమవారం సీతంపేట గ్రామానికి చెందిన సాహూ మహారాజ్ దళిత యువజన సేవా సంఘం కవిత క్రీడల్లో అద్భుత ప్రతిభ సాధించాలని అంతర్జాతీయ క్రీడల్లో బాక్సింగ్ రంగంలో మహిళలు తక్కువ కాదని ఈ క్రీడలో సత్తా చాటాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుల్లి రాజు, గుంటు ఆనంద్, గుంటు అప్పారావు, పుల్లి సింహాచలం నాయుడు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం తీసుకోవడం దారుణం

## కిల్లో మొసియా సర్పంచ్ టోకురు పంచాయతీ

అనంతగిరి (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా తీసుకున్న 15వ ఆర్థిక సంఘం నిధులు తిరిగి గ్రామ పంచాయతీకి జమ చేయాలని అనంతగిరి సర్పంచ్ లు డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈకార్యక్రమంలో టోకురు పంచాయతీ సర్పంచ్ కిల్లో మొస్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే 14వ ఆర్థిక సంఘం నిధులు అక్రమంగా చట్ట విరుద్ధంగా తీసుకుని సీసీ చార్జీగా డైవర్ట్ చేసిందని మళ్లీ ఇప్పుడు 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా చట్ట విరుద్ధంగా సర్పంచ్ల తీర్మానం లేకుండా నిధులు మళ్లించిందని వారు తెలిపారు పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం గ్రామ సభ లేకుండా ఒక పైసా కూడా తియ్యడానికి వీలు లేదని ఆయన అన్నారు ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎకౌంట్స్ నుండి దొంగలించడం అవుతుందని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే తీసుకొన్న డబ్బులు తిరిగి గ్రామ పంచాయతీకి జమ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని న్యాయ పోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు ఎగువ శోభ సర్పంచ్ కొర్రా సింహాద్రి కొత్తూరు సర్పంచ్ సారా సీతయ్య వేంగడ సర్పంచ్ సోడే పల్లి చీమ చిలకలగెడ్డ సర్పంచ్ జన్ని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గెలిపొందిన విజేతలును అభినందించిన చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్) : ఇటీవలే నవంబర్ 5 నుండి 8 వరకు , తెలంగాణ రాష్ట్రం లో మాస్టర్ కేశవ కరాటే అకాడిమీలో నిర్వహించిన ఫస్ట్ వరల్డ్ ఆన్‌లైన్ ఈ కాటా ఛాంపియన్‌షిప్‌లో బూస్ లీ రాజ్, ఒలంపిక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుండి భారతదేశం రాజ్యాంగం తరుపున 49 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 33 మంది 22 బంగారు పతకాలు 11 సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. అందుకుగాను సోమవారం ఉదయం ముత్యాలమ్మ పాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు అదే విధముగా చీఫ్ కోచ్ సిహ్నా అప్పల రాజు, సోంబాబు తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## భక్తి భావంతోనే సమాజంలో మార్పు : గురుస్వామి తోట వెంకటేష్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : భక్తి భావంతో మనిషితో పాటు సమాజంలో కూడ మార్పు వస్తుందని గురుస్వామి తోట వెంకటేష్ అన్నారు. మండలంలో మడుతూరు గ్రామంలో ఆదివారం గురుస్వామి తోట వెంకటేష్ 18 వ సారి అయ్యప్పస్వామి మాల ధరించిన సందర్భంగా పేట తూళ్లు ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరిపించారు . అయ్యప్పస్వామిని హంస వాహనంపై గ్రామమంతా ఊరేగించి పేట తూళ్లు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ఉత్సవాలలో పాల్గొన్న స్వాములందరకూ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సంజీవ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసి శనివాడ జువ్వాలనాయుడు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి
# క్షమాపణ చెప్పాలి

### భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ టీమ్ స్పష్టీకరణ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర శాసనసభ సమావేశాలలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అసభ్యకరమైన భాషకు ప్రతిపలంగా భేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అద్యక్షులు తుపాకుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్ డిమాండ్ చేశారు. సోమవారం మీడియా సుమావేశంలో ఇరువురు మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి విశిష్ట సేవలు చేసిన నారా చంద్రబాబునాయుడు కుటుంబం గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదని అన్నారు. బాబు వెనకాల 75 లక్షల పసుపు దళం ఉందని, యావత్ మహిళా లోకం అండగా ఉందని గుర్తు చేశారు. బాబు కన్నీటికి కారణమైన ప్రతీ ఒక్కరికీ తగిన గుణపాఠం తప్పదని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి మంత్రులు,,ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నాయకులను తిట్టడానికే తప్ప రాష్ట్రాభివృద్ధికి ఎటువంటి ప్రణాళిక లేదని అన్నారు.. మహిళలను కించపరిచి, వారిపట్ల అసభ్యకరమైన పదజాలం.వాడిన వారు ఎటువంటి అపనిందనలు పడ్డారో మన సంస్కృతి, పురాణాలు చెబుతున్నాయని అన్నారు. మహిళలను దేవతలా పూజించే ఈ దేశంలో, మహిళలను శక్తి స్వరూపిణిగా భావించే ఈ రాష్ట్రంలో మహిళలను కించేపరిచేవారు పాలకులు అవడం దౌర్భాగ్యమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు త్వరలో మీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## ఏపీ స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్‌గా
# గొలుగొండ చిట్టియ్య మాస్టారు



చిట్టియ్య మాస్టర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వేరోస్ కన్వీనర్‌గా గొలుగొండ గ్రామానికి చెందిన చిట్టియ్య మాస్టర్‌ని మాజీ ఐపిఎస్ ప్రవీణ్‌కుమార్ నియమించారు. హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో చిట్టియ్యను ఎంపిక చేయడంతో పాటు ఘనంగా సత్కరించారు. చిట్టియ్ మాస్టర్ టీచర్‌గా సేవలందిస్తు, మహాత్మా, పూలే, అంబేద్కర్ యొక్క భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. ఈ నియామకం పట్ల ప్రజలు, విద్యార్థులు, ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రివోల్ట్ మోటార్స్ స్టోర్ వైజాగ్‌లో ప్రారంభం

**భారతదేశంలో 15వ స్టోర్‌ను సోమవారం విశాఖలో ప్రారంభించి ఆర్ వి- 400 విద్యుత్ వాహనాల అమ్మకాలను పారంభించారు.**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ జి.సి. రాజా రత్నం భారతదేశపు తదుపరి జెన్-మొబిలిటీ కంపెనీ అయిన రివోల్ట్ మోటార్స్ ఆంధ్రప్రదేశ్ లో వారి మొదటి స్టోర్ వైజాగ్‌లో తన మొదటి రిటైల్ స్టోర్‌ను ఈరోజు ప్రారంభిచారు. ఏ పి ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ గారు మొదట కొనుగోలు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సి ఈ ఓ రివోల్ట్ మోటార్స్ జెనెన్ దర్, సిసి ఓ రివోల్ట్ మోటార్స్ రామన్ మల్హోత్రా పాల్గొన్నారు.

పెరుగుతున్న పెట్రోల్ ధరలు మరియు వినియోగదారుల డిమాండ్‌ను నెరవేర్చే లక్ష్యంతో, కంపెనీ 2022 ప్రారంభంలో కోల్‌కతా, చండీగఢ్, లక్నో & ఎన్ సి ఆర్ సహా భారతదేశంలోని 60 కొత్త నగరాల్లోని తన విక్రయాల నెట్‌వర్క్‌ను విస్తరించడానికి మరియు రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. గత నెల, రివోల్ట్ మోటార్స్ బెంగుళూరు, జైపూర్ %డ% సూరత్‌లలో రిటైల్ స్టోర్‌లను ప్రారంభించింది మరియు 70 నగరాల్లో ఆర్ వి-400 బుకింగ్‌లను ప్రకటించింది మరియు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కస్టమర్‌లు ఇప్పుడు కంపెనీ వెబ్‌సైట్ www.revoltmotors.com ద్వారా తమ స్వంత రివోల్ట్ మోటార్‌సైకిల్‌ను బుక్ చేసుకోవచ్చు.

అన్ని కొత్త స్టోర్‌లను కీలక నగరాల్లోని రిటైల్ భాగస్వాములు ఏర్పాటు చేశారు. రివోల్ట్ బైక్‌లకు డిమాండ్ పెరగడంతో, కొత్త స్టోర్‌లు భారతదేశం-కేంద్రీకృత, సౌకర్యవంతమైన మరియు తక్కువ ఖర్చుతో ఇవి పనిచేస్తుంది. భారతదేశాన్ని స్వావలంబనగా మార్చడానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ కొత్త కంపెనీకి సేల్స్ పాయింట్‌లుగా మాత్రమే పనిచేస్తాయి, అయితే కస్టమర్‌లకు అణువు ఉంటుంది. డిజైన్, ఛార్జింగ్ ప్రక్రియ మరియు ఛార్జింగ్ పాయింట్‌ల ఇన్‌స్టాలేషన్ ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి అవకాశం ఇస్తుంది. టెస్ట్ రైడ్ తర్వాత కస్టమర్‌లు తమ రైడింగ్ ప్యాటర్న్‌లను కూడా తెలుసుకోవచ్చు.




రివోల్ట్ మోటార్స్ దాని ఫ్లాగ్‌షిప్ ఆర్ వి- 400 వాహనం కొనుగోలుదారుల నుండి అద్భుతమైన స్పందన వస్తోంది, కొనుగలుదారులు విక్రయానికి వచ్చిన కొద్ది నిమిషాల్లోనే అమ్మ బడు తోంది. దీనితో పాటుగా, కంపెనీ తన కస్టమర్‌లకు అంతర్గతంగా అభివృద్ధి చెందిన కాంటాక్ట్‌లెస్ అనుభవాన్ని అంది స్తోంది. ఈ బ్రాండ్ ప్రస్తుతం బెంగళూరు, జైపూర్, సూరత్, ఢిల్లీ, ముంబై, పూణె, చెన్నై, అహ్మదాబాద్ మరియు హైదరాబాద్‌లలో లభిస్తుంది.

RV400 3KW (మిడ్ డ్రైవ్) మోటారుతో వస్తుంది, ఇది 72 V, 3.24KWh లిథియం-అయాన్ బ్యాటరీతో వస్తుంది, ఇది గరిష్టంగా 85km వేగంతో దూసుకుపోతుంది. బైక్ లొకేటర్/జియో ఫెన్సింగ్ వంటి కనెక్టివిటీ ఫీచర్‌లను అందించే మై రివోల్ట్ యాప్ ద్వారా బైక్‌ను ఆపరేట్ చేయవచ్చు, స్క్రీన్‌పై ఒక్కసారి నొక్కడం ద్వారా మీరు మార్చగలిగే కస్టమైజ్డ్ సౌండ్‌లు, పూర్తి బైక్ డయాగ్నస్టిక్స్, బ్యాటరీ స్థితి, మీ రైడ్‌లు మరియు KM ల చారిత్రక డేటా పూర్తయింది, అలాగే మీ రివోల్ట్ బ్యాటరీని మార్చుకోవడానికి సమీపంలోని రివోల్ట్ స్విచ్ స్టేషన్‌ను గుర్తించే ఎంపిక మరియు 60 సెకన్ల కంటే తక్కువ వ్యవధిలో కదలికలో ఉండండి.

ఆర్ వి-400 మూడు రైడింగ్ మోడ్‌లను కలిగి ఉంది - ఎకో, నార్మల్ మరియు స్పోర్ట్ - ప్రతి ఒక్కటి రైడింగ్ స్టైల్ మరియు డ్రైవర్ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. అలాగే, అప్‌సైడ్ డౌన్ , ఫోర్కులు అప్-ఫ్రంట్ మరియు అసమానమైన రైడింగ్ అనుభూతిని అందించడానికి వెనుకవైపు పూర్తిగా సర్దుబాటు చేయగల మోనో షాక్‌తో వస్తుంది. రివోల్ట్ ఇంటెలికార్ప్ అనేది స్మార్ట్ ప్రపంచం కోసం సృష్టించబడిన తదుపరి తరం మొబిలిటీ కంపెనీ. నెక్స్ట్-జెన్ మొబిలిటీ సొల్యూషన్స్ మరియు 100% యాక్సెసిబిలిటీ మరియు 0% ఇంధన అవశేషాలతో నెక్స్ట్-జెన్ మొబిలిటీ యొక్క భవిష్యత్తును సృష్టించే లక్ష్యంతో క్లీన్ కమ్యూట్‌లను ప్రజాస్వామ్యీకరించే దృక్పథంతో రివోల్ట్ పని చేస్తోంది. సాంకేతికత దాని మూలాలు మరియు తరగతి-విభజన ఉత్పత్తులతో, రివోల్ట్ భారతదేశపు మొట్టమొదటి ప్రారంభించబడిన మోటార్‌సైకిల్‌ను సాధారణ రైడ్ పనితీరు లేదా సౌందర్యంపై రాజీ పడకుండా పరిచయం చేసింది. రివోల్ట్ ఇంటెలికార్ప్ 2019లో కార్యకలాపాలను ప్రారంభించింది. కంపెనీ ప్రస్తుతం భారతదేశంలో రెండు యి వి మోడళ్లను అందిస్తోంది, దాని అధీకృత డీలర్‌షిప్‌ల ద్వారా పూర్తి స్థాయి నిజమైన భాగాలు మరియు ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# వర్షాల కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- వర్షాల కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రెవెన్యూ అధికారులు నిత్యవసర సామాగ్రి ఉచితంగా అందించి, తక్షణ సాయంగా రూ. 10000/- ప్రభుత్వం పరంగా అందించాలి**

**- చేనేత, జౌళిశాఖ అధికారులు ఎన్యూమరేషన్ బృందాలు ఏర్పాటు చేసి జరిగిన నష్టంపై నివేదికను ప్రతేక నిదులు మంజూరు కోసం ప్రభుత్వానికి పంపాలి**

విజయవాడ: భారీ వర్షాల కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర ప్రదాన కార్యధర్శి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో లక్షలాది మంది నేత కార్మికులు చేనేత రంగంపై ఆదారపడి బ్రతుకుతున్నారని, పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేనేత మగ్గం మూలనపడి నేత కార్మిక కుటుంభాలు ఆకలితో అలమటిస్తున్నాయని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన నేత కార్మిక కుటుంభాలను గుర్తించి రెవెన్యూ అదికారులు నిత్యవసర సరుకులు ఉచితంగా అందించి తక్షణ ఆర్ధిక సహాయంగా రూ. 10000/- ప్రభుత్వం పరంగా అందించాలని శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. భారీ వర్షాల కారణంగా మగ్గాలు, రాట్నాలు, పడుగులు, మరాసులు తదితర ఉపకరణాలు పాడైపోయి వేలాది చేనేత కుటుంభాలకు తీవ్ర నష్టం జరిగిందని చేనేత మరియు జౌళశాఖ అధికారులు జిల్లాల వారీగా ఎన్యూమరేషన్ బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో చేనేత కార్మిక కుటుంభాలకు జరిగిన నష్టాన్ని అంచనావేసి నివేదికలను సంభందిత జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రత్యేక నిదులు మంజూరు కోసం ప్రభుత్వానికి పంపాలని శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. జిల్లాల నుంచి అందిన సమాచారం మేరకు భారీ వర్షాల కారణంగా సమారు 3 కోట్లు నష్టం జరిగినట్టు ఆంధ్రప్రదేశ్ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ప్రాథమిక అంచనా వేసిందన్నారు. ఈ విషయంలో న్యాయం కోరుతు ప్రభుత్వ పెద్దలను వీవర్స్ ఫ్రంట్ ప్రతినిధులు కలవనున్నారని, బాదిత చేనేత కార్మిక కుటుంభాలకు వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ అండగా ఉంటుందని, నష్టపోయిన నేతన్నలు ధైర్యంగా ఉండాలని ప్రదాన కార్యధర్శి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. చేనేత కార్మికులను ప్రభు త్వం అన్నివిదాలుగా ఆదుకోవాలని శ్రీనివాస విశ్వనాథ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు.

### సత్యదేవుడ్ని దర్శించిన

# ఆంధ్రప్రదేశ్ షిపింగ్ బోర్డు ఛైర్మన్

## కాయల వెంకట రెడ్డి దంపతులు

అన్నవరం(విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఆంధ్ర ప్రదేశ్ షిప్పింగ్ బోర్డు ఛైర్మెన్ కాయల వెంకట రెడ్డి దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అధి కారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వా దములు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్ధానిక వైసీపీ నాయకులు కొండపల్లి అప్పా రావు, ఎంపిటిసి దడాల సతీష్, కొల్లు. చిన్న తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన ఉమా నీలకంఠేశ్వర ఆలయం





దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ) : కార్తీక పర్వదినంలో 3వ కార్తీక సోమవారం కావడంతో మండలంలోని శారదా నది ఒడ్డున వెలసి ఉన్న తిమిరాం ఉమా నీలకంటేశ్వర దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు మహా పరమేశ్వరుడు శివలింగ దర్శనం కోసం భక్తులతో ఆలయం పరవశించిపోయింది. మహా కార్తీక సోమవారం నాడు పరమేశ్వరుని దర్శించుకుంటే సకల పాపములు పోయి పుణ్యం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.. కోరిన కోరికలు తీర్చే ఉమా నీలకంటేశ్వరడకు ఆలయ ప్రధానార్చకులు పాకల కామేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇదిలా ఉండగా మండలంలోని కార్తీకమాసం పర్వదినాన పలు శివాల యాలలో, మరిన్ని రామ మందిరాలు అలాగే ఆంజనేయస్వామి దేవాలయాల వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఈ అన్నసమారాధన కు ఆయా గ్రామాల భక్తులు అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వినతి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీర్మానం చేసి కేంద్రానికి పంపించే విషయమై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి రజకులకు న్యాయం జరిగేలా చూడా లని విశాఖ ఎంపీ ఎం వి వి సత్యన్నారాయణను కోరుతూ 58 వ వార్డు కార్పొరేటర్ టౌన్ ప్లానింగ్ చైర్మన్ స్టాండింగ్ కమిటీ నెంబర్ గులిగిందాల లావణ్య వినతి పత్రాన్ని అంద జేశారు.

అలాగే అగనంపూడి శనివాడ అపార్ట్మెంట్ వద్ద జరిగిన ఘటన లో చనిపోయిన పావని కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని, ఆ కుటుంబాన్ని ఆదు కోవాలని కోరడమైనది. ఈ

ములగాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్లో ఉన్న 20 లక్షల మంది రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుటకు పార్లమెంట్లో ఈ విషయంపై మాట్లాడాలని రజకులను ఎస్సీ లో చేర్చుటకు కార్య క్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు తోకాడ రాము, కశింకోట జయనాదు,58 వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 16 బెటాలియన్ ను సందర్శించిన అడిషనల్ డీజీపీ

మధురవాడ (విజయభాను న్యూస్) : పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని అడిషనల్ డీజీపీ డాక్టర్ శంకబ్రత బాగ్చి ఐపిఎస్ అన్నారు. ఈ మేరకు మహా విశాఖ 6వార్డు పరిధి బక్కన్నపాలెం ఏపీఎస్పి 16 బెటాలియన్ లో సోమవారం ఆయన పర్యటించారు ముందుగా ఆర్మోర్ వర్క్ షాపు ను ప్రారంభించారు. అనంతరం రక్షకభటుల విశ్రాంతి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు అలాగే అక్కడే ఏర్పాటు చేసిన బెటాలియన్ పోలీసులతో నిర్వహించిన దర్బార్ లో ఆయన మాట్లాడుతూ పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ ఉదయ్ భాస్కర్, అడిషనల్ కమాండెంట్ శామ్యూల్ జాన్, అసిస్టెంటు కమాండెంట్స్ లక్ష్మి నారాయణ, సత్యనారాయణ, ఎన్.మురళి కృష్ణ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంత చట్టాలపై అవగాహన సదస్సు

అరకులోయ (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలో గల మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన గిరిజన ప్రాంత చట్టాలపై ప్రజలకు సర్పంచ్ దాసు బాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అలాగే చట్టాలపై అవగాహన పరిచారు ప్రతి సమస్యపై అవగాహన కలిగి ఉండాలని పలువురు నాయకులను అవగాహన పరిచారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సర్పంచ్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రినాయుడు పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన జనసేన నాయకులు

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి చెందిన జనసేన నాయకులు గేదె ఎర్రినాయుడు పార్థివదేహాన్ని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలిశెట్టి సత్యనారాయణ, నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యంద్ర, సేవాదల్ కన్వీనర్ వన్నంరెడ్డి సతీష్ కుమార్, సుంకు వెంకటేశ్వర రావులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎర్రినాయుడు మృతి జనసేన పార్టీకి తీరని లోటన్నారు. స్వగ్రామంలో పార్టీ కార్యక్రమాల కంటే విశాఖపట్నంలో భీమిలి నియోజకవర్గం సంబంధించి అన్ని కార్యక్రమాలు దగ్గరుండి చూసుకుంటూ ఉండేవారన్నారు. ఇలాంటి వ్యక్తి ఇకలేరని చెప్పడానికి మాటలు రావడం లేదన్నారు. ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున అండగా ఉంటామని తెలియజేశారు. నర్సీపట్నం నియోజవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ గొలుగొండ మండలంలో మా జనసైనికులకు వెన్నంటి ప్రోత్సహించే నాయకుడిని కోల్పోయామన్నారు. మండలంలో ఉన్న యువకులను పార్టీలో చేర్చే విధంగా ప్రయత్నం చేసే వారిని అటువంటి వ్యక్తి మరణ వార్త మమ్మల్ని కలచివేసిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు పూడి చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ నాయకులు పినపోతుల నాగు, మాచిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.



# రుద్రుని దర్శనం ఆనందనీయం

## - వేయి స్తంభాల గుడిని సందర్శించిన స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి



వరంగల్ (విజయభాను న్యూస్) : పరమ పవిత్రమైన కార్తీకమాసంలో రుద్రుని దర్శించుకోవడం ఆనందనీయమని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వారు పేర్కొన్నారు. సోమవారం వేయిస్తంభాల గుడిని సందర్శించారు. రుద్రేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం చేశారు. పండితులు, అధికారులు స్వామీజీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో రుద్రుని దర్శనం సంతోషాన్నిచ్చిందన్నారు. ఓరుగల్లు ప్రజలకు భద్రకాళి అమ్మవారు శక్తిని అనుగ్రహిస్తే, రుద్రేశ్వరుడు ఆ శక్తిని ద్విగుణీకృతం చేసాడన్నారు. విశాఖ శ్రీ శారదాపీఠానికి వరంగల్ తో ఆధ్యాత్మిక సంబంధం ఉందన్నారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామికి తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ నగరమంటే అమితమైన ప్రేమ అని వివరించారు.

**- స్వామీజీ ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యేలు...**

వరంగల్ పర్యటనకు వచ్చిన స్వామీజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు నివాసంలో ఉన్నారు. ఆయనను హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కలిసి ఆశీస్సులు అందుకున్నారు.





## కరోనా సమయంలో వినూత్న పద్ధతిలో రైల్వేలు అందించిన సేవలు

# అభినందనీయం

**- కరోనాపై పోరాటంలో ప్రజా జీవన నాడిగా రైల్వేలు నిలిచాయని ప్రశంస**

**- వివిధ సదుపాయాలతో ఆధునీకరించిన 'విశాఖపట్టణం-కిరండూల్ ప్యాసింజర్' రైలును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**








విశాఖపట్టణం (విజయభాను న్యూస్) : కరోనా మహమ్మారి సమయంలో ప్రజాజీవనం ఇబ్బందులకు గురికావొద్దనే లక్ష్యంతో భారతీయ రైల్వేల ద్వారా జరిగిన కృషి అభినందనీయమని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వినూత్న పద్ధతులతో ప్రజలకు నిత్యావసర వస్తువులు మొదలుకుని ఇతర అవసరాలను తీర్చే దిశగా రైల్వేలు ఎంతగానో కృషిచేశాయన్నారు. రైలు బోగీలను కరోనా బాధితుల కోసం ప్రత్యేక గదులుగా, శ్రామిక్ స్పెషల్ రైళ్ల ద్వారా కార్మికులను వారి వారి ప్రాంతాలను చేరవేయడం, 'ఆక్సీజన్ ఎక్స్ ప్రెస్' పేరుతో ప్రాణవాయువు కొరత ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా నలుమూలలకు ప్రాణవాయువును చేరవేయడంలో చేసిన కృషిని ప్రతి భారతీయుడూ ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. పీపీఈ కిట్లు, మాస్కులు, శానిటైజర్లు, ఇతర వైద్య పరికరాలను సొంతగా ఉత్పత్తి చేయడంలోనూ రైల్వేలు చొరవతీసుకున్న విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. రైల్వేలు తీసుకున్న ఈ చొరవ కారణంగానే కరోనా సమయంలోనూ అన్ని నిత్యావసర వస్తువులు సరైన సమయంలో ప్రజలకు అందాయన్నారు. అందుకే రైల్వేలు ప్రజా జీవనాడిగా నిలిచాయని ఉపరాష్ట్రపతి అన్నారు. సోమవారం విశాఖపట్టణం రైల్వేస్టేషన్లో ఆధునీకరించిన 'విశాఖపట్టణం-కిరండూల్ ప్యాసింజర్ రైలు'ను ఉపరాష్ట్రపతి జెండా ఊపి ప్రారంభించారు. అధునాతన కోచ్ లు, ఎల్‌హెచ్‌బీ సాంకేతికతతో ఈ రైలును ఆధునీకరించారు.

ఈ సందర్భంగా విశాఖపట్టణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఉపరాష్ట్రపతి, 'విశాఖపట్టణం-అరకు' మధ్య ఆధునీకరించిన కోచ్ లతో రైళ్లను నడిపే ప్రక్రియను వేగవంతం చేయాలన్న తన సూచనను స్వీకరించిన రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్ కు అభినందనలు తెలిపారు.

అద్భుతమైన ప్రాకృతిక సౌందర్యానికి, మలుపులతో ఆహ్లాదాన్ని కలిగించే తూర్పుకనుమల్లో పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలున్నాయని.. వీటిని సద్వినియోగపరుచుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పారదృకంగా కనిపించే విస్టాడోమ్ కోచ్ ల్లో కూర్చున్న ప్రయాణీకులు ప్రాకృతిక సౌందర్యాన్ని చూస్తూ మరువలేని అనుభూతిని పొందుతారని తద్వారా పర్యాటకం మరింత వృద్ధి చెందుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, ఈస్ట్ కోస్ట్ రైల్వే జి.ఎం. అర్చన జోషి (అదనపు బాధ్యతలు), వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ శ్రీ అనూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొండవాలు ప్రాంతమైన 48వ వార్డ్ అభివృద్ధికి సహకరించండి

## - వార్డ్ సమస్యల పై మేయర్ కు వినతిపత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

## - స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదనలు పెట్టాలని వినతి





విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : గ్రేటర్ పరిధిలోని కొండవాలు ప్రాంతంతో కూడిన మురికి వాడలు గల ప్రాంతమైన 48 వ వార్డు అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని, వార్డులోని పలు సమస్యలు నిమిత్తం విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్



గొలగాని హరి వెంకట కుమారిని సోమవారం నాడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి లిఖిత పూర్వకంగా వార్డులో సమస్యల పై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ కొండవాలు ప్రాంతాలు కావటం వలన వార్డులో గల 273సచివాలయం పరిధిలో గల ఏ.ఎస్.ఆర్ నగర్ నుంచి వివేకానంద స్కూల్ వరకు, మహాత్మ గాంధీ నగర్ లో,జవహర్ లాల్ నగర్ లో,272 వ సచివాలయం పరిధిలో గల శ్రీనివాసనగర్ లో, బాపూజీ నగర్ లో,277వ సచివాలయం పరిధిలో నిలకంఠ నగర్ లో,రామకృష్ణ నగర్ లో,276 సచివాలయం పరిధిలో గల జై భారత్ నగర్ లో గల ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా సీసీ కాలువలు, డ్రైనేజీలు మరమ్మతులకు గురి అయ్యాయని, వీటి వలన కొండ వాలు ప్రాంతం ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని,వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని,జై భారత్ నగర్ లో కాలువలు పై పలకలు వేయించాలని,276 వ సచివాలయం పరిధిలో జై భారత్ నగర్ లో సిమెంట్ మెట్లు,277వ సచివాలయం పరిధిలో గల రామకృష్ణ నగర్ లో సిమెంట్ మెట్లు,ఏర్పాటు చేయాలనీ, పల్నాటి కాలనీ లో సీసీ మెట్లకు ఇరువైపులా ఐరన్ రైలింగ్ ఏర్పాటు చేయాలనీ,ఇందిరా నగర్-3 కాలనీ లో గల కమ్యూనిటీ హాల్ శిథిలావస్తకు చేరిందని కావున వెంటనే విరగగోటి వాటి స్థానంలో కొత్త కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలనీ,ఇందిరా నగర్- 4 కాలనీ లో గల నూతనంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలనీ కావున వెంటనే స్టాండింగ్ కమిటీ సమావేశంలో పై సమస్యలను చర్చించి స్టాండింగ్ కమిటీ తో పాటుగా వార్డ్ పర్యటన చేసి వార్డులో పలు వసతి సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా మేయర్ ను కోరడమైనదని గంకల కవిత అప్పారావు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందించినట్లు గంకల.కవిత అప్పారావు తెలిపారు.



# బయోటెక్ కంపెనీతో గీతం అవగాహన ఒప్పందం



సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచంలోని 28 దేశాలకు బయోటెక్నాలజీ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్న ప్రతిష్టగ్రూప్ సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం తేది: 22-11-2021న అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వర్చ్యువల్ విధానంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత దెబ్బ తినకుండా సహజ సిద్ధమైన వనరులతో బయోటెక్నాలజీ ఉత్పత్తులను చేపట్టడం, వ్యర్థాల నుంచి వ్యవసాయ రంగానికి అవసరమైన ఉత్పాదనలు అందించడం భవిష్యతరాలకు ఉపయోగపడగలదన్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా ప్రయోగశాలల అద్యయనాలను ప్రయోజనకర ఉత్పత్తులుగా మార్చడంలో ప్రతిష్ఠ కంపెనీ తీసుకుంటున్న చొరవను ఆయన అభినందించారు. ప్రతిష్ఠగ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ కె.వి.ఎస్.ఎస్.సాయిరామ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం బయోటెక్నాలజీ విభాగం నెలకొల్పడానికంటే ముందుగానే తమ సంస్థ ఆవిర్భవించిందని తెలిపారు. యువ పరిశోధకులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రపంచంలోని 65 విశ్వవిద్యాలయాలతో కలిపి పనిచేస్తున్నామని వెల్లడించారు. తమ సంస్థ తయారు చేసిన 15 రకాల ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్నాయని మరో 100 ఉత్పాదనలు పరిశోధనల స్థాయిలో ఉన్నాయన్నారు.

దేశంలో 5 ఉత్పాదక కేంద్రాలను నెలకొల్పామని, ఇప్పటి వరకు నాలుగు జాతీయ అవార్డులు అందుకున్నామని వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో జరిగే పరిశోధనలు సమాజానికి ఉత్పాదనల రూపంలో అందించాలన్న ఆశయంతో పని చేస్తున్నామని వివరించారు. గీతం బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్ కాశింబీ మాట్లాడుతూ తమ విభాగం బోధనతో పాటు పరిశోధనలలోను ముందుస్థానంలో ఉందన్నారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా సిలబస్‌లో మార్పులు చేయడం, రీసెర్చి ప్రాజెక్టుల నిర్వహణ ద్వారా బయోటెక్నాలజీ రంగంలో దేశానికి అవసరం అయిన మానవ వనరులను తయారు చేస్తున్నామన్నారు.

"ప్రతిష్ఠ''' గ్రూప్‌తో కలిసి సంయుక్త పరిశోధనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రతిష్ఠగ్రూప్ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ ఎమ్.అనూష, వైష్ణవి బయోటెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ ఎమ్. వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

## - వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్, అక్కరమాని విజయనిర్మల

మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణ బిల్లును, సీఆర్డీఏ రద్దు బిల్లును ఉపసంహరించుకోవడం కేవలం న్యాయపరమైన చిక్కులు ఎదురవడం వలన మాత్రమేనని వీ.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్, అక్కరమాని విజయనిర్మల పేర్కొన్నారు.

ఈ విషయమై సోమవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించే అభివృద్ధి వికేంద్రీకరణ అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు అభివృద్ధి వికేంద్రీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ ఆలోచనా విధానంతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయాలని ఇటువంటి దృఢ సంకల్పంతో ముఖ్య మంత్రి ఉన్నారని అదేవిధంగా సుంద రమైన విశాఖపట్నాన్ని కూడా మరింత అభివృద్ధి చేయటమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉద్దేశమని ఆమె అన్నారు.

రానున్న రోజుల్లో విశాఖపట్నం మరింత అభివృద్ధి చెందింది ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆమె అన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com